



నేటి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

బుధవారం 25 ఫిబ్రవరి 2026 - పేజీలు 8


## పల్లెలకు... స్వచ్ఛ రథాలు

# వ్యర్థాలకు నిత్యావసరాలు

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : శాసనసభ్యులు ఒక్క రోజు చీపురుపడితేనో, స్వచ్ఛత వారోత్సవాలు నిర్వహిస్తేనో, ఇంటింటికి డస్ట్ బిన్ లు పంపిణీ చేస్తానో.. ఒక్కరోజులోనే పారిశుధ్యం మెరుగయ్యేది కాదు. స్వచ్ఛత నిరంతర ప్రక్రియ. ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాకారమయ్యేది. పాలకులు నూరు శాతం సంపూర్ణ పారిశుధ్యం సాధించేందుకు అనేక కార్యక్రమాలు రూపొందించినా ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేదు.ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన " స్వచ్ఛ రథం" కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

మిగతా 05



- పల్నాడులో 28మండలాల్లో ఇంటివద్దె చెత్త సేకరిస్తూ, నిత్యవసరాలు అందిస్తున్న స్వచ్ఛ రథాలు
- 9 రకాల వ్యర్థాలు.. 27 రకాల నిత్యావసరాలు

## ఇంటర్ పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం గుంటూరు ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును గమనించారు. పరీక్షా కేంద్రంలో కనీస అవసరాలైన తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనుటకు బస్ సౌకర్యం తదితర అంశాలను

మిగతా 5లో

## ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు

నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ నుండి పొందిన నిర్దేశిత ప్లాన్ మేరకే నిర్మాణాలు జరగాలని, ప్లాన్ లేకుండా లేదా ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు

మిగతా 3లో



ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌తో ఎంఓయు చేసుకున్న వాగ్దేవి డిగ్రీ కాలేజి

03 పేజీలో

## సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం

**జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలతో శాప్ లీగ్స్ లో బాగంగా మంగళవారం జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు ఇస్సాపాలెం - జొన్నలగడ్డ బైపాస్ రోడ్ నందు నిర్వహించారు. సైక్లింగ్ పోటీలను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జెండా ఊపి ప్రారంభించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైక్లింగ్ క్రీడాకారులందరికీ అల్ ది బెస్ట్ చెప్తూ ఈ అవకాశా న్ని జిల్లాలో ఉన్న

మిగతా 3 లో..



# జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలి




**మొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. జనాభా లెక్కల సేకరణ - 2027 - ఇళ్ల జాబితా తయారీ, కుటుంబ జనాభా గణన అంశంపై జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్, మండల స్థాయి అధికారుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయుటకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని, తద్వారా క్షేత్ర స్థాయి సిబ్బందికి మంచి తర్ఫీదు అందించవచ్చు న్నారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ జనాభా గణన విజయవంతం అనేది అంకిత భావంతో పాల్గొనడంపై ఆధారపడి ఉంటుందన్నారు. డేటా సేకరణ కోసం నియమించే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డేటా సేకరణపై జనాభా లెక్కల విజయవంతం ఆధారపడి ఉంటుందని

> 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది, ప్రపంచంలోనే పురాతన మైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు. రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు.

05 పేజీలో

# తెనాలిలో కొనసాగుతున్న అంగన్వాడీల రిలే నిరాహారదీక్ష



**తెనాలి, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. స్థానిక వినాయక విగ్రహం వద్ద చేపట్టిన రిలే దీక్ష తెనాలి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు పి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. శిబిరాన్ని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బాబు ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ వేతనం పేరుతో మొత్తం సర్వీస్ కాలం అంగన్వాడీలచే వెట్టిచాకిరీ చేయించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం వెట్టిచాకిరి నిషేధమని పేర్కొన్నారు. గత 25 యేళ్ళు గా సర్వీసులో వున్న వాళ్లు ఇండియన్ లేబర్ చట్టం 1957 లో నిర్ణయించిన కనీస వేతనాలు ఇప్పటికీ అమలు చేయుట లేదని, చేయాలని ఆలోచనలో ఉన్నట్లు కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎవిఎన్ కుమారి మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు కొత్తవి ఇచ్చినంత మాత్రాన అన్ని సమస్యలు పరిష్కారం చేసి నట్లుకాదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన వేతన హామీ గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. తమ డిమాండ్లు తొమ్మిది పరిష్కారం అయ్యే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి హుస్సేన్ వలి, మధు లత, సుమతి, పున్నమ్మ, అరుణ జ్యోతి, లలిత కుమారి, కృష్ణ వేణి, లక్ష్మి, ప్రమీల, ప్రశాంతి, చింతామణి, గృహ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు పరిశీలన

**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాలుగవ వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను మున్సిపల్ ప్రజారోగ్యశాఖ అధికారి డాక్టర్రి మొవ్వ ఏసుబాబు మంగళవారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. బీసీ కాలనీ, పరుచూరువారి వీధి, దానబోయిన వారీ వీధి, నరేంద్ర దేవ్ కాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. కాలువలో ఉన్న సిల్ట్ ను ఎప్పటికప్పుడు తీయించి మురుగు నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కాలువల లో నుండి తీసిన సిల్ట్ పోగులను వెంటనే తరలించాలని సూచించారు. కాలువలో చెత్త ఇతర వ్యర్థాలు వేయవద్దని, చెత్త ను తడి చెత్త, పొడి చెత్త గా వేరు చేసి పురపాలక సంఘ వాహనాలకు అందించాలని స్థానికులను ఆయన కోరారు. సానిటరీ ఇన్స్పెక్టర్ అనుపమ, సిబ్బంది, పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతి

**వినుకొండ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ పిలుపు మేరకు సోమవారం అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా వినుకొండ తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నాయకుడు రాయబారం వందనం మాట్లాడుతూ, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం--1996 అమలు దేశవ్యాప్తంగా ఏకరీతిలో జరగడం లేదని పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాల్లో సంక్షేమ బోర్డులు ఏర్పాటు కాలేదని, ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో కూడా పనితీరు సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో 2019 నుంచి సంక్షేమ బోర్డు నిర్వీర్యమైందని, సెస్ వసూళ్లు సవ్యంగా లేవని ఆరోపించారు. వినతిపత్రంలో ప్రధానంగా: సెస్‌ను 2 శాతానికి పెంపు, వసూలు చేసిన సెస్‌ను నేరుగా సంక్షేమ బోర్డు ఖాతాకు జమ, ఇతర అవసరాలకు మళ్లించిన నిధుల పునరుద్ధరణ, పెండింగ్ క్లెయిముల




పరిష్కారం, ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం పథకం పునరుద్ధరణ, వృద్ధాప్య పింఛన్లు, కార్మికుల పిల్లలకు విద్యా--నైపుణ్య సహాయాలు వంటి డిమాండ్లు ఉంచారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## గురజాలలో ఆనీ గ్రేస్ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**గురజాల మేజర్ న్యూస్:** దాచేపల్లి నగర పంచాయతీకి చెందినటువంటి బండ్ల రూతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగ వారి కుటుంబ సభ్యులు గురజాల పట్టణంలోని అన్ని గ్రేస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు కాయలు పండ్లు మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగ ఆశ్రమం వ్యవస్థాపకులు చింతకాయల యేసయ్య మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని వృద్ధుల మీద అభిమానంతో బండ్ల రూతమ్మ, వారి కుటుంబ సభ్యులు ఆశ్రమం నందు అన్నదానం నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ అన్నదానం కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బండ్ల సత్యానందం, లావణ్య, కృప, నవ్య, స్వీటీ, దయానందం, నమేమి , దైవజనులు మాచర్ల మోజేష్ , కత్తి ప్రసంగి, సుజాత, జ్యోతిబాబు, సీమేను
ఇతరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కారానికి సింహాద్రి శివారెడ్డి సేవలు అజరామరం




**గుంటూరు మేజర్ న్యూస్ :** సిపిఎం గుంటూరు జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ సింహాద్రి శివారెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సంతాప సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ శివారెడ్డి రైతాంగ సమస్యలు పరిష్కారానికి రైతు నాయకునిగా కృషి చేశారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని సామాజిక తరగతుల సమస్యలపై పని చేశారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, కార్యకర్తలను తయారు చేయడంలో ఆయన చనిపోయే వరకు అవిరళంగా కృషి చేశారని అన్నారు. అలాగే ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. శివారెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయడమే ఆయనకు ఇచ్చే నివాళి అని అన్నారు. అలాగే సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, కె. నళినీకాంత్, నాయకులు కాకుమాను నాగేశ్వరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు ఎం ఎ చిష్టీ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు ఎస్ పద్మ నాయకులు బైరిగాని శ్రీనివాసరావు, షేక్ ఖాశిం వలి, షేక్ ఖాశిం షహీద్, ప్రజాశక్తి బాధ్యులు చుక్కా శంకర్రావు యుటిఎఫ్ నాయకులు జాన్ బాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ప్రయోగశాలను పరిశీలించిన వైద్యాధికారి

**తెనాలి, మేజర్ న్యూస్ :** పద్మశాలిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్ర ప్రయోగశాలను వైద్యాధికారి డాక్టర్ దివి కిషోర్ కుమార్ మంగళవారం పరిశీలించారు. కీటక జనిత వ్యాధుల తీవ్రత, క్షేత్రస్థాయిలో రక్తపూతల నమూనాల సేకరణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించారు. పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్, యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ ఆరె శ్రీవిద్య, డీఈవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువకుల దారుణ హత్యలు అగ్రవర్ణ దురాగతాలకు నిదర్శనం

### -హత్యలను ఖండించిన దాచేపల్లి పద్మశాలీయులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** రెండు వారాల క్రితం పల్నాడు జిల్లా గురజాల మండలం, చర్లగుడిపాడు గ్రామం లో ఇరువురు పద్మశాలి వ్యక్తులను దారుణం గా హతమార్చటం అగ్రవర్ణ దురహంకారానికి నిదర్శనమని దాచేపల్లి మండల పద్మశాలి నాయకులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం లో విలేకరుల సమావేశం నిర్వహించిన పద్మశాలి సంఘం నాయకులు ఇరువురు పద్మశాలిల హత్య లను తీవ్రంగా ఖండించారు. నమ్మించి మద్యం తాగించి పట్టపగలు చర్లగుడిపాడు గ్రామానికి చెందిన భువనగిరి శ్రీనివాసరావు, కాకుమాను భవనారుషి లను దారుణంగా హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ఇరువురి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా అందుకోవాలని కోరారు. గ్రామం లో ఆధిపత్యం చెలాయిస్తున్న ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఈ దారుణానికి ఒడిగట్టారని వారు ఆరోపించారు. విలేకరుల సమావేశం లో నాయకులు ముశ్యం



విలేకరుల సమావేశం లో మాట్లాడుతున్న పద్మశాలి సంఘం నాయకులు

వెంకటేశ్వర్లు, చిన్నం రాము, ముశ్యం ఎర్రబ్బాయి, కౌతవరపు కొండలు, ముశ్యం శ్రీనివాసరావు, ఉప్పల రామాంజీ, ఉప్పల శ్రీను, బలిమిడి నరసయ్య, చిన్నం మన్నయ్య, చింతకింది పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు



మొదటి పేజీ తరువాయి

తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. మంగళవారం శ్యామల నగర్, ఇన్నర్ రింగ్ రోడ్, టీచర్స్ కాలనీల్లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన భవనాలను పరిశీలించి, ఇన్నర్ రింగ్ రోడ్ లో ఒక భవనం ప్లాన్ కి భిన్నంగా సెల్లార్ లో అదనపు రూమ్ ఏర్పాటుపై సంబంధిత టిపిఓకి షోకాజ్ జారీ చేయాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వార్డ్ ల వారీగా నిర్మాణ సమయంలోనే జిఎంసి నుండి తీసుకున్న ప్లాన్ కి అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా ప్లానింగ్ కార్యదర్శులు, టిపీఓలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆక్యుపెన్సీ, మార్ట్ గేజ్ మంజూరు ఫైల్స్ తమకు పంపే ముందే సిటి ప్లానర్ తరువుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో గ్రీనరీకి కేటాయింపు సరిగా ఉండడం లేదని, సెట్ బ్యాక్ లో కూడా ట్రాన్స్ ఫారాలు, జనరేటర్లు ఉంటున్నట్లు గుర్తించామని, వాటిని తొలగిస్తేనే తదుపరి అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. శ్యామల నగర్ లో ఆక్యుపెన్సీకి దరఖాస్తు భవనం ముందు డ్రైన్ శుభ్రం చేయడానికి గ్రిల్స్ ఏర్పాటు బాగుందని, అలాగే ఇతర అపార్ట్మెంట్లకు కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలియచేయాలన్నారు. బృందావన్ గార్డెన్స్ రోడ్, కుందుల రోడ్ విస్తరణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. కుందుల రోడ్ లో రైతు బజార్ ప్రతిపాదిత జిఎంసి స్థలాన్ని, కాకుమానువారితోటలో కార్మిక శాఖా స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుందుల రోడ్ లోని రైతుబజార్ లో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, ఈఈ విష్ణు, ఎస్ఎస్ లు ప్రసాద్, సాంబయ్య, మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణ చౌదరి, సర్వేయర్లు లక్ష్మీ నారాయణ, సుభాని, కార్పొరేటర్ ఈ.వర ప్రసాద్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.




## ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌తో ఎంఓయు చేసుకున్న వాగ్దేవి డిగ్రీ కాలేజి

మొదటి పేజీ తరువాయి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని వాగ్దేవి డిగ్రీ కాలేజి, తమ విద్యార్థులకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్ఫోసిస్ ఫౌండేషన్, బెంగుళూరు చే యూత్ స్కిల్ ప్రోగ్రామ్ ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పనకు కృషి చేసే విధంగా మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎంఓయు) చేసుకోవడం జరిగినది. ఈ ఒప్పందం ద్వారా వాగ్దేవి డిగ్రీ కాలేజీలో చదివే డిగ్రీ విద్యార్థులకు టాప్ ప్రొఫెషనల్ ద్వారా ఏడబ్ల్యుఎస్ , ఫుల్స్టాక్ , సేల్స్ ఫోర్స్ , డిజిటల్ మార్కెటింగ్ , అపటిట్యూడ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ లలో ఆఫ్ లైన్ మరియు ఆన్ లైన్ ద్వారా శిక్షణ కల్పిస్తారని ప్రిన్సిపల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ ఎతనుస్ ప్రతినిధులు మనయ్ సుష్మా మరియు ఆయుష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరు వురు ఒప్పంద పత్రాల మీద సంతకాలు చేసుకో న్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ు కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి తమ కాలేజీలో చదివే ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచితంగా ట్రెండింగ్ కోర్సులలో శిక్షణ ఇచ్చి, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించేందు కు సహకరిస్తారని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి కాలేజీ మా వాగ్దేవి డిగ్రీ కాలేజీ అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల చైర్మన్ కాట్ల రామకోటేశ్వర రావు, డైరెక్టర్ ఓగూరి నాగేశ్వరరావు, మద్దాల కోటేశ్వరరావు, సుధా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణ కిషోర్ మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం అధికారి ఆర్.రేణుక పాల్గొన్నారు.

# యఫ్‌ఎన్‌హెచ్‌డబ్ల్యూపై శిక్షణ కార్యక్రమం

**పొన్నూరు, మేజర్ న్యూస్ :** సమాఖ్య సభ్యులకు ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని పొన్నూరు వెలుగు ఏ పి ఎం జోయి బాబు అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయ సమావేశ మందిరంలో ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆరోగ్యం, పోషణ, ఆహారం, పారిశుధ్యం పై ప్రతి కుటుంబంలో, సంఘములో, సమావేశాలు జరిపి వారి ప్రవర్తనలో మార్పు వచ్చే విధంగా మంచి పోషకాహారము, బాల్యవివాహాలు, పారిశుధ్యం పై తడి చెత్త, పొడి చెత్త హానికర చెత్త విడగొట్టుట పై అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు గ్రేడింగ్ చేసిన చెత్తను అందించుట మొదలగు విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణలో ఐసిడిఎస్ సిడిపిఓ మహేశ్వరి , కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కిరణ్ , పరిమళ విజయబాబు మండల సమైక్య అకౌంటెంట్ సుజాత పాల్గొన్నారు.







# లేగ దూడల ప్రదర్శన

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** లగడపాడు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా లేగ దూడల ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమమును డాక్టర్ వై సుధాకర్, గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు శివ రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 34 మంది రైతులు పాల్గొన్నారు. మొత్తం 53 దూడలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమములో మంచి మేలు జాతి ముర్రా దూడలు, ఒంగోలు దూడలు గుర్తించి 1,2,3 బహుమతులు అందించారు. ఈ కార్యక్రమము లో డాక్టర్ కె శివ సారధి ఎడి ఎవిహెచ్ పెదకూరపాడు, డాక్టర్ కె వెంకటరామయ్య ఎడి, ఎవిహెచ్ అమరావతి, డాక్టర్ వి రాము విఎఎస్ విడి గారపాడు, డాక్టర్ ఎస్ కె బషీర్ , విఎఎస్ విడి క్రోసూరు, డాక్టర్ కె శివకుమారి విఎఎస్, విడి 75 త్యాళ్లూరు, డాక్టర్ టి ప్రభావతి, నరుకుళ్లపాడు, సిబ్బంది పాల్గున్నారు.



## సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం

మొదటి పేజీ తరువాయి

క్రీడాకారులందరూ సద్వినియోగం చికోవాలి, సైక్లింగ్ ఒక ఆరోగ్యకరమైన క్రీడా, సైకిల్ తొక్కడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరం చురుకుగా ఉంటుంది, మానసిక ఒత్తిడిని తగ్గించి ఉత్సాహం పెంపొందిస్తుందని తెలియజే శారు. క్రీడా విభాగాలలో పల్నాడు జిల్లాలోని క్రీడా కారులందరు శాప్ లీగ్స్ ని వినియోగించుకోవా లని కోరారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, పల్నాడు జిల్లా అండర్ -18 కేటగిరిలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించారు, సుమారు 60 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది న క్రీడాకారులు ఈ నెల 28.02.2026 మరి యు 01.03.2026 వ తేదిలలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ఎన్టీఆర్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పల్నాడు జిల్లా, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి. నరసింహ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ యస్. సురేష్ , పల్నాడు జిల్లా మహిళా విభాగం స్కూల్ గేమ్స్ సెక్రటరీ వి. పద్మావతి మరియు క్రీడా శిక్షకులు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

# లింగంగుంట్లలో కార్డన్ అండ్ సెర్చ్

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో మంగళవారం పోలీసులు భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని, సందులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 22 వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. సోదాల్లో కొన్ని కొడవళ్లు, గడ్డపారలు వంటి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ఉండాలని తగాదాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే 100 కు సమాచారం అందించాలని సూచించారు. తగాదాలు లేని శాంతియుత గ్రామంగా లింగంగుంట్లను చూడాలని అందుకు అన్ని వర్గాల నాయకులు సహకరించి గ్రామం శాంతియుతంగా ఉండేలా ప్రజలందరూ కలిసికట్టుగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐలు సురేష్, శ్రీనివాసరావు, ఎస్సై గిరిబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం




**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ మినీ సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. టి సేవా కుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి చిరతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వైవీ సుబ్బారావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కే కే గుప్తా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎన్ ఓంకార్, జనసేన పార్టీ ప్రతినిధి సీహెచ్ త్రినాధ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్, క్లెయిమ్స్ పరిష్కారం నియోజకవర్గాల వారీగా వివరాలను తెలిపారు, ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను వేగవంతం చేయాలని, రానున్న మూడు రోజుల్లో ప్రోగ్రెస్ ను మరింతగా పెంచేలా ఈఆర్వోలు పర్యవేక్షించాలన్నారు. డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ నిర్దేశిత మార్గదర్శకాలు పాటిస్తూ నూరుశాతం పూర్తి చేయాలన్నారు. బూతు లెవల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు ఓటరు జాబితాలకు సంబంధించిన వివరాలు అందించేలా అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి , ఈఆర్వోలు డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, తెనాలి ఇన్చార్జి సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు చల్లా ఓటులేసు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

# సభ్యత్వాలను నమోదును పండుగలా నిర్వహిద్దాం

- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం
- మోడీ తర్వాత ఆ స్థాయి క్రేజ్ ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్
- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** గతంతో పోలిస్తే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వందరెట్లు ఎదిగారని, మోడీ తర్వాత ఆ స్థాయిలో క్రేజ్ ఉన్న నాయకుడని,అయితే ఆయనతోపాటు పార్టీ ఎదగాలనేదే పవన్ కళ్యాణ్ లక్ష్యమని కాకినాడ రూరల్ శాసనసభ్యులు, నరసరావుపేట పార్లమెంటు జనసేన సభ్యత నమోదు సమన్వయకర్త పంతం నానాజీ అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్తికేయ రెసిడెన్సి నందు జరిగిన జనసేన సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి సభ్యత్వాలే ముఖ్యమన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి మార్చి 10 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం సాగుతుందన్నారు. 2021లో మొదటి విడత క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించినప్పుడు 90 వేల మంది సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఆ సంఖ్య ఆరు లక్షలకు చేరిందని చెప్పారు. ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని తెలిపారు. జనసేన భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ముందుకు వచ్చిన వారికే సభ్యత్వ నమోదులో అవకాశం కల్పించాలన్నారు. పవన్ కళ్యాణ్ కు వస్తున్న రెమ్యూనేషన్ తోనే పార్టీని నడుపుతున్నారనేది ప్రతి ఒక్కరం గుర్తు పెట్టుకోవాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా గత సభ్యత్వాలపై సమీక్షించారు. ఇన్చార్జిల లక్ష్యాలను తెలుసుకున్నారు.ప్రతి గ్రామం నుంచి కనీసం 1000 సభ్యత్వాల నమోదు లక్ష్యంగా నాయకులు పనిచేయాలని సూచించారు. సభ్యత్వ నమోదును పండగల నిర్వహిద్దామని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాట్య అకాడమీ డైరెక్టర్ శివపార్వతి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట సమన్వయకర్త సయ్యద్ జిలాని, నియోజకవర్గ సమన్వయకర్త సిరిగిరి శ్రీనివాసరావు, తవిటి భావనారాయణ నియోజవర్గాల బాధ్యులు తదితరులు ఉన్నారు.



# వైకుంఠపుర దేవస్థానం టెండర్లకు వేలం పాటలు పూర్తి



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వైకుంటపురంలో నూతన టెండర్ల కు మంగళవారం రెండో విడత వేలం పాటలు నిర్వహించినట్టు ఆలయ సహాయ కమిషనర్ ఏ అనుపమ తెలిపారు. 2026-27 ఏడాదికి మొత్తం 17 రకాల లైసెన్సులకు టెండర్లు పిలవగా అందులో తొలి విడత తలనీలాలు, కొబ్బరి చిప్పలు సేకరణ, శానిటేషన్ సంబంధించిన పాటలు నిర్వహించినట్లు చెప్పారు. వేలం పాటలో లైసెన్సులు దక్కించుకున్న వారికి ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుండి వచ్చే ఏడాది మార్చి 31 ఇదివరకు కాల పరిమితి ఉంటుందని ఆమె తెలిపారు. దేవస్థాన ప్రాంగణంలో మంగళవారం జరిగిన రెండో విడత వేలం పాటల్లో క్యాటరింగ్ మండపాలు స్టేజ్ డెకరేషన్, సెల్ ఫోన్ లు, ఫోటోలు వంటి వాటికి రెండు షీల్డ్ టెండర్లు, రెండు అక్షన్ల ద్వారా పాటలు పూర్తయినట్లు ఆమె చెప్పారు. మూడో విడతలో పూజా ద్రవ్యాలు, బొమ్మలు కొబ్బరికాయలు, కూల్డ్రింక్స్ ,గ్యాస్ పొయ్యిలు నిర్వహణ వంటి వాటి పాటలు త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే క్యాటరింగ్ లో 33 శాతం మండపాలు స్టేజి డెకరేషన్ లో 12 శాతంతో పాటు మిగిలిన వాటిలో కూడా ఎక్కువ మొత్తంలో వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై పేరుకుపోయిన బురదను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

తాడేపల్లి మేజర్ న్యూస్ : ఉండవల్లిలో ముమ్మరంగా బురద తొలగింపు పనులు నియోజవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు సిగిరిశెట్టి లీలా కృష్ణ చొరవతో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఉండవల్లిలోని ప్రధాన రహదారులపై నల్లమట్టి పేరుకుపోయి, ప్రజలు జారిపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు సిగిరిశెట్టి లీలా కృష్ణ వెంటనే స్పందించి, నగరపాలక సంస్థ అధికారులతో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో మున్సిపల్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి రోడ్లపై పేరుకుపోయిన బురదను తొలగించే కార్యక్రమం చేపట్టి రోడ్లు శుభ్రం చేశారు. ప్రజల ఇబ్బందులను గమనించి సకాలంలో స్పందించి, సమస్యను పరిష్కరించిన సిగిరిశెట్టి లీలా కృష్ణకి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లభాపురం రమేష్, సిగిరిశెట్టి శివుడు, గాదె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు



# ఇ.వి.యం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ ఆవరణలోని ఇ.వి.యం గోడౌన్ ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్ కు వేసిన తాళాల సీళు ళ , సీసీ కెమెరాల డిసిప్లే , ప్రాంగణంను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇ.వి.యం గోడౌన్ భద్రత విషయంలో రాజీ లేకుండా అవసరమైన అన్ని చర్యలు నిరంతరం పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణా రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, ఆర్ అండ్ బీ డిప్యూటీ ఎస్ఈ హజరతయ్య, ఆర్ అండ్ బీ ఎలక్ట్రికల్ డీఈ కాళిమాత, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి, ఏపీఎస్పీ బెటాలియన్ ఎఆర్ఎస్ఐ బాల కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# 27న జరగనున్న ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



**కొల్లిపర, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలని టెండర్లు రద్దు చేయాలని కోరుతూ ఈనెల 27వ తేదీన చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ములకా శివ సాంబిరెడ్డి కోరారు. కొల్లిపర పంచాయతీ కార్మికుల ఉద్దేశించి మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీ కార్మికులు ఎన్ ఎం ఆర్ గ్రీన్ అంబాసిడర్లకు రూ.21 వెలు జీతం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని, బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఈపీఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యుటీ పెన్షన్ సెలవులు అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 27వ తేదీన గుంటూరు కలెక్టర్ కార్యాలయమునకు పంచాయతీ కార్మికులు తరలి రావలసిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కోటా చంద్రశేఖర రావు శేషయ్య సీతమ్మ ఏసు పాదం రమణ చంటి గోపి పూర్ణయ్య పాల్గొన్నారు.

# జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలి



**మొదటి పేజీ తరువాయి**

చెప్పారు. జనాభా లెక్కల కార్యనిర్వహణ అధికారి, జాయింట్ డైరెక్టర్ జి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక బాధ్యతగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను పర్యవేక్షిస్తారని తెలిపారు. మొబైల్ యాప్‌లలో ఎన్యూమరేటర్ ద్వారా ఇంటింటికి వెళ్లి సొంత మొబైల్ ఫోన్‌లను ఉపయోగించి లేదా స్వంత పరికరాన్ని తీసుకు వెళ్లి డేటా సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి సందర్శన ద్వారా ఎన్యూమరేటర్ ధృవీకరించడం జరుగుతుందన్నారు. వెబ్ పోర్టల్ ద్వారా నిర్వహణ, పర్యవేక్షణ జరుగుతుందని, వెబ్ మ్యాపింగ్ యాప్ ద్వారా జియోకోడెడ్ హౌస్‌లిస్టింగ్ బ్లాక్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జన గణన ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు దశల్లో నిర్వహిస్తారని, మొదటి దశలో మొదటగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఆస్తుల డేటాను తీసుకోవడం జరుగుతుందని, మే1 నుండి 30వ తేదీ వరకు ఇంటింటిని సందర్శించడం జరుగుతుందన్నారు. రెండవ దశ 2027 ఫిబ్రవరిలో ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుండి వ్యక్తుల వలస, సంతానోత్పత్తి, సామాజిక-సాంస్కృతిక, ఆర్థిక అంశాలపై డేటా సేకరణ జరుగుతుందన్నారు. జన గణన అధికారి లేదా సహాయం చేయాల్సిన వ్యక్తి చట్టబద్ధమైన ఆదేశాలను పాటించాలన్నారు. జన గణన పనిని అడ్డుకోవడం, జన గణన అధికారుల దుష్ప్రవర్తన, అభ్యంతరకరమైన లేదా అనుచితమైన ప్రశ్నలు అడుగుతూ విధులకు ఆటంకపరచరాదని అన్నారు. జన గణన సమాచారాన్ని అనధికారికంగా బహిర్గతం చేయరాదని, జన గణన రికార్డులను ట్యాంపర్ చేయడం, పత్రాలను తొలగించడం, దాచడం, దెబ్బతీయడం లేదా నాశనం చేయడం చట్ట రీత్యా నేరమని అన్నారు. ఆరుగురు ఎన్యూమరేటర్ల పనులను "సూపర్‌వైజర్" పర్యవేక్షిస్తారని చెప్పారు. జనాభా లెక్కల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జన గణనలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను పర్యవేక్షించే చార్జ్ ఆఫీసర్లు, అడిషనల్ చార్జ్ ఆఫీసర్లు బాధ్యతలు చాలా కీలకమైనవి అని తెలిపారు. జనగణనలో పట్టణం, మండలం మండలం యూనిట్ గా తీసుకొని పట్టణాల్లో డిప్యూటీ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా, టౌన్ ప్లానింగ్ అధికారులు అడిషనల్ చార్జ్ ఆఫీసర్లుగా, మండలాల్లో తహసీల్దారులు చార్జ్ ఆఫీసర్లుగా, ఎంపీడీవోలు అడిషనల్ చార్జ్ ఆఫీసర్లుగా నియమించటం జరిగిందన్నారు. జనగణన పై రాష్ట్రస్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తయిందని, జిల్లాస్థాయిలో చార్జ్ ఆఫీసర్లు, అడిషనల్ చార్జ్ ఆఫీసర్లుగా నియమించిన వారికి మొదటి విడత శిక్షణను మూడు రోజులు అందిస్తున్నామన్నారు. శిక్షణలో రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు అందించిన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన ఉంటేనే క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే వారిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఎన్నికల సమయాల్లో ఏవిధంగా విధులు నిర్వహిస్తారో అదే ప్రాధాన్యతతో జనగణన విధులు నిర్వహించాలన్నారు. ప్రతి 10 సంవత్సరాలకి నిర్వహించే జనగణన 2021 లో కరోనా నేపథ్యంలో ప్రస్తుతం నిర్వహిస్తున్నారన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ యాప్ ల ద్వారా జనగణన నిర్వహిస్తున్నందున జనగణన ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో జనగణన చేసే ఎన్యుమరేటర్ల బాధ్యతలు నిర్వహించే గ్రామ వార్డు స్వర్ణ కార్యాలయాల ఉద్యోగులకు మండల స్థాయిలో ప్రత్యేకంగా శిక్షణ ను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ,, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అలీమ్ బాషా, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి వి. ఆది లక్ష్మి, శిక్షకులు సి. హెచ్.వి. రమణ, ఎం. స్వాతి, సమన్వయ అధికారి డి. రామ సుబ్బారావు, తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి**

అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, పరీక్షల సమయంలో చుట్టుప్రక్కల జెరాక్స్ మెషిన్ దుకాణాలు మూసివేయడం అంశాలను గురించి వాకబు చేశారు. పరీక్షల సమయంలో అనవసరపు వదంతులకు పాల్పడే వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టడం జరిగిందని చెప్పారు. కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేశారు. ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత మాట్లాడుతూ రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటాయని చెప్పారు. జిల్లాలో 87 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మొత్తం 68,898 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని తెలిపారు.

# పల్లెలకు... స్వచ్ఛ రథాలు.. వ్యర్థాలకు నిత్యావసరాలు

**మొదటి పేజీ తరువాయి**

రథం (వాహనం) ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి గృహిణులకు అవసరమైన నిత్యావసరాలు అందించడంతో స్వచ్ఛరథం ఉభయతారకంగా పనిచేస్తుంది. ఘన వర్గాల సేకరణకు మార్గం గాను, ప్రజలకు ఉపయోగకరంగాను దోహదపడుతోంది.

**స్వచ్ఛ రథాలతో మంచి ఫలితాలు..**

గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య పరిష్కారం కోసం వ్యర్థాలను సేకరించి నిత్యవసరాలుంచే విధానాన్ని గత ఏడాది జులై 10న గుంటూరు గ్రామీణ మండలంలోని 11 పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా స్వచ్ఛరథాల ద్వారా ప్రారంభించారు. ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్ వ్యర్థాల మొదలు పాత పుస్తకాల వరకూ స్వచ్ఛ రథాలకు ఇచ్చి, అవసరమైన నిత్యావసరాలు తీసుకెళ్లొచ్చు. వాహనం ఇంటి వద్దకే రావటం. అప్పటికే సేకరించుకున్న చెత్తను/ వ్యర్థాలను వాహన నిర్వహుకునికి అందించి అవసరమైన నిత్యవసరాలు లేదా నగదును తీసుకునే అవకాశముండటంతో గృహిణులు ఆసక్తి చూపుతున్నారు. ఘన వ్యర్థాల సేకరణకు మార్గం గాను ప్రజలకు ఇంటివద్ద నాణ్యమైన గృహ నిత్యావసర సరుకులను తీసుకునేందుకు ఉపయోగంగా ఉండడంతో స్వచ్ఛ రథాలు ఉభయతారకంగా పనిచేస్తున్నాయి.

**స్వచ్ఛ రథం వద్ద స్వీకరించు సామానుల వివరములు**

| S.No. | Name of The Item | Price offered per Kg (in Rs) |
|---|---|---|
| 1. | ఇనుము | 20 |
| 2. | పేపర్లు | 15 |
| 3. | పుస్తకములు | 10 |
| 4. | అట్ట పెట్టెలు | 10 |
| 5. | ప్లాస్టిక్ బాటిల్స్ | 20 |
| 6. | గాజు బాటిల్స్ | 2 |
| 7. | స్టీల్ వస్తువులు | 40 |
| 8. | అల్యూమినియం | 120 |
| 9. | [illegible] | |

**స్వచ్ఛ రథం వద్ద లభ్యమగు సామాగ్రి వివరములు**

| S.No. | Name of The Item | Price offered per Kg (in Rs) |
|---|---|---|
| 1. | కొబ్బరి నూనె బాటిల్స్ | 18 |
| 2. | సర్ఫ్ ప్యాకెట్ | 12 |
| 3. | బట్టల సబ్బులు | 10 |
| 4. | ఒంటి సబ్బులు | 10 |
| 5. | టీ/బ్రూ కాఫీ ప్యాకెట్స్ | 3 |
| 6. | కంఫర్ట్ ప్యాకెట్స్ | 4 |
| 7. | లేస్ ప్యాకెట్లు | 10 |
| 8. | పేస్ట్ | 10 |
| 9. | షాంపు ప్యాకెట్స్ | 2 |
| 10. | పెద్ద ఉల్లిపాయలు | 23 |
| 11. | టూత్ బ్రష్‌లు | 11 |
| 12. | పెన్నులు | 3 |
| 13. | పెన్సిల్స్ | 5 |
| 14. | గోధుమ పిండి kg | 60 |
| 15. | వేరుశనగ గుళ్ళు 1/4 kg | 32 |
| 16. | మినప గుళ్ళు 1/4 kg | 30 |
| 17. | కందిపప్పు 1/4 kg | 30 |

**9 రకాల వ్యర్థాలు..**
**27 రకాల నిత్యావసరాలు**

గతంలో ఇంటింటికీ బియ్యం పంపిణీ చేసిన ఎండీయూ వాహనాలను అద్దెకు తీసుకొని అవసరమైన మార్పులు చేసి స్వచ్ఛ రథంగా మార్చారు. స్వచ్ఛ రథం నిర్వహణకు ప్రభుత్వం నెలకు రూ. 25 వేల చొప్పున అందిస్తుంది. నిర్వాహకులు కేజీ పాత ఇనుము రూ. 20, పేపర్లు రూ.15, పుస్తకాలు రూ. 10, అట్టపెట్టెలు రూ.10, ప్లాస్టిక్ సీసాలు రూ. 20, స్టీలు వస్తువులు రూ. 20, అల్యూమినియం రూ. 120, గాజుసీసా రూ. 2 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. వస్తుమార్పిడి విధానం కావాలని కోరుకునే వారికి కొబ్బరినూనె, దుస్తుల సబ్బులు, ఉల్లిపాయలు, కందిపప్పు, గోధుమపిండి ఇలా పలురకాల నిత్యావసర సరకులు అందిస్తున్నారు. ఇలా తొమ్మిది రకాల వ్యర్థాలకు 27 రకాల నిత్యవసర వస్తువులు అందిస్తున్నారు.

**పల్నాడులోని 28 మండలాలకు స్వచ్ఛ రథాలు..**

పల్నాడు జిల్లాలో గత ఏడాది సెప్టెంబర్ 21న 9 మండలాల్లో, అనంతరం గురజాలలో నూ స్వచ్ఛ రథాలను ప్రారంభించారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు" స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో భాగంగా వినుకొండలో పర్యటించినప్పుడు మిగిలిన 18 మండలాలకు కేటా కేటాయించిన స్వచ్ఛ రథాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. వీటితో పల్నాడు జిల్లాలోని 28 మండలాల్లో స్వచ్ఛ రథాలు పల్లెల్లో పర్యటిస్తున్నాయని జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి నాగేశ్వర నాయక్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, స్వచ్ఛ పల్నాడు సాకారానికి సహకరించాలని ఆయన కోరారు







# హ్యాక్ థాన్ పోటీల్లో కళ్ళం ప్రతిభ

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** ఇటీవల "వెల్ ఐడియాఫోర్జ్ 2ని26" నేషనల్ లెవెల్ 24 గంటల హ్యాక్ థాన్ పోటిల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారని కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల యాజమన్యం తరపున డా॥ ఉమా శంకరరెడ్డి, కళ్ళం భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సి. ఎస్. ఇ (ఏఐ.డడి.ఎస్ ), సి. ఎస్. ఇ (డి.ఎస్) విభాగానికి చెందిన విధ్యార్థులు వెల్. టెక్. రంగరాజన్, డాక్టర్ శకుంతల ఆర్‌డడి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఉ టెక్నాలజీ యూనివర్సిటి చెన్నైలో నిర్వహించిన "వెల్ ఐడియాఫోర్జ్ 2ని26 " 24 గంటల హ్యాక్ థాన్ పోటీల్లో పాల్గొని తృతీయ బహుమతి గెలుచుకున్నారు. కళాశాలలో సి. ఎస్. ఇ (ఏఐ.డడి.ఎస్ ), సి. ఎస్. ఇ (డి.ఎస్) తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సిహెచ్. జోష్ కుమార్, కె. బిందు మొహన్ సాయి , యస్.కె. ఫర్హా లకు హ్యాక్ థాన్ జ్యూరి నుండి విశేషమైన ప్రశంసలు లభించాయి. అవార్డు పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డా॥ బీ. ఎస్.బి రెడ్డి ప్రశంశించారు. కార్యక్రమములో సి. ఎస్. ఇ (ఏ.ఐ.డడి. ఎస్) విభాగాదిపతి డా॥ ఎ. హనుమత్ ప్రసాద్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి రూ.1,01,116 ల విరాళం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇస్సాపాలెం లోని ప్రముఖ ప్రసిద్ధిగాం చిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం మంగళ వారం పెద్ద రెడ్డిపాలెం వాస్తవ్యులు అలపర్తి వెంకటేశ్వర్లు ధర్మపత్ని అన్నపూర్ణమ్మ కుమారుడు వెంకట్రావు ధర్మపత్ని రూపా దేవి కుమారుడు జస్వంత్, ఉన్నతి వారు ఆలయ నిర్మాణం నిమిత్తం 1,01,116/- రూల నగదుని ఆలయ కార్యనిర్వహ ణాధికారిని నల్లబోతు మాధవి కి అందజేశారు. అనంతరం అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణా ధికారి నల్లబోతు మాధవి మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి తమ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రీడా పోటీలు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, డీఆర్ఆర్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయి. స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఈ క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మొత్తం 14 క్రీడా విభాగాల్లో మూడు రోజుల పాటు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా ఉత్సవంలో నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవింద బాబు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా॥చదలవాడ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజాసేవతో పాటు ఆరోగ్యం పై కూడా దృష్టి పెట్టాలని, క్రీడలు శారీరక దారు ఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజాప్రతి నిధుల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొంది స్తాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీ యమని ఎమ్మెల్యే డా॥ చదలవాడ పేర్కొన్నారు.

## ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్, ఎన్ఆర్ఐ కళాశాల మధ్య పరిశోధన కోర్సులపై అవగాహన ఒప్పందం



**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మండల పరిధిలోని పేరేచర్ల సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధన రంగాలలో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఎస్ఆర్ యూనివర్సిటీ, వరంగల్, గుంటూరులోని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య పీహెచ్‌డీ కోర్సులకు సంబంధించిన అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎన్ఆర్ఐ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు మంగళవారం తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులు, విద్యార్థులు, అర్హులైన అభ్యర్థులు ఎస్ఆర్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ కార్యక్రమాల్లో చేరేందుకు అవకాశం కల్పించబడుతుంద న్నారు. పరిశోధన కార్యకలాపాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, గైడెన్స్, ల్యాబ్ సదుపాయాల వినియోగం, సెమినార్లు, వర్క్‌షాపులు నిర్వహణ వంటి అంశాలలో రెండు సంస్థలు పరస్పరం సహకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా నాణ్యమైన పరిశోధనకు ప్రోత్సాహం లభించడంతో పాటు, అధ్యాపకుల అకాడమిక్ అభివృద్ధి, విద్యార్థులకు ఉన్నత స్థాయి మార్గదర్శకత్వం అందించబడుతుందని సంస్థల ప్రతినిధులు డాక్టర్. శరత్చంద్ర డీన్ పరిశోధనా విభాగం తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం విద్యా, పరిశోధన రంగాలలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సంయుక్త కార్యక్రమాలకు దారితీస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెండు సంస్థల ఉన్నతాధికారులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సంజయ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్యతో విస్తృత ప్రయోజనాలు

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క రైతు 11 అంకెలు గల ఏపీ ఎఫ్ ఆర్ (ఫార్మర్ రిజిస్ట్రీ) ఐడిని/ రైతు విశిష్ట సంఖ్యను కచ్చితం కలిగి ఉండాలని, విశిష్ట సంఖ్య ఉంటే విస్తృత ప్రయోజనాలకు అర్హులవుతారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు తెలిపారు. మండలంలోని కంటిపూడి గ్రామంలో ఆయన సహాయ వ్యవసాయ సంచాలకులు, వి.హనుమంతరావు, మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి లతో కలిసి సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం నుంచి లభించే వివిధ రకాల పథకాలు అనగా పీఎం కిసాన్, పంటలకు ఇన్సూరెన్స్, పంట నష్ట పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ, అన్నదాత సుఖీభవ మొదలగు పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే తెలియజేశారు. మండలంలో మొత్తం 2097 మంది రైతులు రైతు విశిష్ట నెంబర్ పొందవలసి ఉండగా ఇప్పటికీ 680 మంది రైతులు రైతు విశిష్ట నెంబర్ పొంది ఉన్నారు. ఇంకా 1417 మంది రైతులు ఏపీఎఫ్ ఆర్ నందు తమ పేర్లను నమోదు చేసుకోలేదని తెలియజేశారు. ఈ విధంగా పేర్లు నమోదు చేసుకొనటువంటి రైతులు మీ గ్రామంలోని సంబంధిత రైతు సేవ కేంద్రాల యందు, సచివాలయం నందు గాని సంప్రదించి సిబ్బంది ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీ 11 అంకెల ఐ డి పొందాలని తెలియజేశారు. పెండింగ్ ఉన్న రైతులు ఐడి పొందాలంటే తమతోపాటు ఆధార్ కార్డు పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు లింక్ గల మొబైల్ ను తమ వెంట తీసుకురాగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమెరపూడి గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ షేక్ నజీరా, రైతులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు అంగన్వాడీల రీలే నిరాహార దీక్ష

- కనీస వేతనం అమలు చేసే వరకు ఉద్యమం చేస్తాం
- యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మల్లీశ్వరి
- సంఘీభావం తెలిపిన ఏపిడబ్ల్యూజెఎఫ్ యూనియన్







**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రూ 26 వేలు అమలు చేయాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం గాంధీ పార్క్ ధర్నాచౌక్ లో అంగన్వా డీలు చేపట్టిన రీలే నిరాహార దీక్షలు మంగళ వారం 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీ నర్ డి. శివ కుమారి పూల మాలలు ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు గుంటూరు మల్లీశ్వరి మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 5 రోజుల రీలే రిలే దీక్షలకు పిలుపు నిచ్చామన్నారు. అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనంతో పాటు గ్రాట్యూటి అమలుకు గైడ్ లైన్స్ రూపొందించాలని మిగిలిపోయిన 1810 మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో వేతనాల కోసం ఆందోళన చేయగా మద్దతు తెలిపి భరోసా ఇచ్చిన టిడిపి, జనసేన నాయకులు అధికారం లోకి వచ్చాక అంగన్వాడీల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో యూనియన్ పల్నాడు ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, నాయకులు అహల్య,సుజాత, భాగ్యలక్ష్మి, అమల,తులసి, ఇందిరా తదితరు లు పాల్గొన్నారు. ఏపిడబ్ల్యూజెఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు బిఎన్.ప్రసాదరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని బడ్జెట్లో అందుకు తగినట్లు నిధులు కేటాయించాలని అంగన్వాడీల దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపారు. వేతనంతో విశేష సేవలు అందిస్తున్న అంగన్వాడీల న్యాయ మైన కోర్కెలు పరిష్కరించి వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఏపిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు జిలాని, ఆదాం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో మంచినీటి సరఫరా నిలిపివేత

**తెనాలి మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ పరిధిలో హెడ్ వాటర్ వర్క్స్ మోటార్ మరమ్మత్తుల కారణంగా బుధవారం పట్టణంలో మంచినీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 40 వార్డుల్లో మంచినీటి సరఫరా నిలివేయనున్నట్లు చెప్పారు. గురువారం నుండి యథావిధిగా మంచినీటి సరఫరా కొనసాగుతుందని చెప్పారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## 47 వ రోజుకు చేరిన ఎమ్మెల్యే ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాల కార్యక్రమం




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** 47వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రాములు కార్యక్రమంలో భాగంగా పొడపాడు గ్రామంలో శాసనసభ్యులు ప్రవీణ్ గ్రామ సభలో పాల్గొని ప్రజల యొక్క విన్నతులను స్వీకరించి పరిష్కార మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డ్రైనేజీ కాలువకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పరస, 75 తాళ్లూరు సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి రత్నకుమార్, పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ ముంతాజ్, పాటిబండ్ల బాలయ్య గ్రామ సర్పంచ్ కాసర బాధ హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నబి సాహెబ్, సర్పంచ్ షేక్ మస్తాన్ వలీ,ఉప సర్పంచ్ మస్తాన్, యువగళం టీం, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భర్త బంధువుల వేధింపుపై భార్య ఫిర్యాదు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** బాపట్ల పట్టణానికి చెందిన షేక్ ముబీనా 2003లో వివాహమైంది. పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైనప్పటినుంచి తరచూ అధిక కట్నం కోసం భర్త అతని బంధువులు వేధింపులు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ముబీనా ఫిర్యాదు మేరకు ఎస్సై గిరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## అదనపు కట్నం కోసం వేధింపు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** చిన్న మక్కెన గ్రామానికి చెందిన కళ్యాణి మైలవరం మండలం వెలవద్దం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తో వివాహమైంది. గత కొంతకాలంగా భర్త తరపు బంధువులు అదనపు కట్నం కోసం శారీరకంగా మానసికంగా హింసిస్తున్నారని కళ్యాణి తన తల్లిదండ్రులతో కలిసి పెదకూరపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై గిరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారానికి కృషి చేయండి

**తెనాలి మేజర్ న్యూస్ :** మార్చి 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడిదగిన క్రిమినల్ కేసులను పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి రాజశేఖర్ పోలీసు అధికారులకు సూచించారు. తెనాలి కోర్టు సముదాయంలోని తన కార్యాలయంలో ఆయన మంగళవారం తెనాలి డివిజన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మార్చి 14 న జరగనున్న లోక్ అదాలత్ పై ఆయన పోలీసు అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కక్షిదారులతో మాట్లాడి సాధ్యమైనన్ని కేసులో లోక్ అదాలత్ లో పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్, ఎస్ఐ ఆనంద్, చుండూరు, దుగ్గిరాల, వేమూరు, అమర్తలూరు, కొల్లిపర, కొల్లూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్స్, ఎక్సైజ్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఘనంగా లాంగ్వేజ్ ఫెస్టివల్స్

**గుంటూరు మేజర్ న్యూస్ :** విద్య సంవత్సరం నకు గాను ఫిబ్రవరి 18-21 తేదీలలో స్కూల్ లెవెల్లో 23, 24తేదీలలో డిస్ట్రిక్ట్ లెవెల్ లో గుంటూరు జిల్లాలో లాంగ్వేజ్ ఫెస్టివల్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఫెస్టివల్ లో ఇంగ్లీష్, తెలుగు,హిందీ, ఉర్దూ, సంస్కృతం, ట్రైబల్ లాంగ్వేజ్స్ లలో ప్రతి లాంగ్వేజ్ లో 4విభాగలలో పిల్లలకు కంపిషన్స్ నిర్వహించడం జరిగింది ఈ భాష ఉత్సవలకు ప్రతి మండలం లో స్కూల్ లెవెల్ లో పిల్లలకి పోటీలు కండక్ట్ చేసి టాప్ 1స్టూడెంట్ ని డిస్ట్రిక్ట్ లెవెల్ కి పంపమని చెప్పడం జరిగింది అలా 23 వ తారీకు ప్రైమరీ, సెకండరీ, సీనియర్ సెకండరీ స్టూడెంట్స్ కి ఇంగ్లీష్ లాంగ్వేజ్ లో స్పెల్ చెక్, సింగింగ్, స్టోరీ టెల్లింగ్, స్టోరీ రైటింగ్, రీడింగ్ కంపిషన్స్ నిర్వహించడం జరిగింది అన్ని మండలాలు నుండి 133మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు 24 వ తేదీన తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ట్రైబలాంగ్వేజస్, ఉర్దూ, సంస్కృతం భాషలలో ఒకేబులరీ టెస్ట్, స్పెల్ చెక్, డిబేట్, పోమ్స్, శ్లోకస్, డాన్స్ పెరఫార్మెన్స్ ఆన్ ట్రైబల్ లాంగ్వేజ్ స్టోరీ టెల్లింగ్ మొదలైన వాటిల్లో కంపిటేషన్ కండక్ట్ చేసి మెడల్స్ సర్టిఫికెట్స్, మూమెటోస్ ఇచ్చి పిల్లల్ని అభినందిచడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా డి ఈ ఓ షేక్ సలీం భాష హాజరు అయ్యి విద్యార్థులకు లాంగ్వేజస్ పట్ల ఉశీడవలసిన నైపుణ్యాలను వివరించారు మర్క్స్ బాగా రావాలంటే మంచి గా కష్టపడి చదవాలని ఎన్నో విలువైన సందేశం అందించారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష ఏపీసీ పద్మావతి, ఏఏఎంఓ రమ్య, మిస్ కోఆర్డినేటర్ సీతారామయ్య, ఏ జి సీడిఓ సుజాత, ఏఎస్ ఓ శేషగిరి రావు,గుంటూరు ఎం ఈ ఓ, ఎం ఈ ఓ 2 ఖుద్దుస్, జ్యోతి కిరణ్ ఇంకా గుంటూరు జిల్లాలోని అన్ని లాగుగెస్ ఎక్స్పర్ట్స్, జిల్లా లోని పీటీఐ లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యునిగా పుల్లగూర



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలం లోని జానపాడు గ్రామానికి చెందిన తెలుగు దేశం నాయకులు పుల్లగూర నరసింహారావు జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ టెలికాం శాఖ గుంటూరు నుండి ఉత్తర్వులు వెలువడినట్లు నరసింహారావు తెలిపారు. ఈ నామినేటెడ్ పదవి రెండేళ్లు పాటు 2024 నుండి 2026 వరకు కొనసాగుతారని, తదుపరి 2026 జూలై నెలలో ఉత్తర్వులు వెలువడే వరకు అమలు లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు నరసింహారావు తెలిపారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు, తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఉన్నం నాగమల్లేశ్వరరావు కు నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదవి రావడం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు నరసింహారావు ను పలువురు అభినందించారు.

## 12 చెత్త సేకరణ రిక్షాలు పంపిణీ : ఎంపీడీవో చిరంజీవి



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని స్వర్ణ గ్రామ పంచాయతీ లో మొదట విడత గా 12 చెత్త సేకరణ రిక్షాలు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు. ఆయన మాట్లాడుతూ రిక్షాల ద్వారా చెత్త ను సంపద తయారు కేంద్రాలకు తరలించుట రాయబారులు ద్వారా చేయటం జరుగుతుందని ఆయన అన్నారు. 1 శ్రీ రుక్మినిపురం, 1 గంగిరెడ్డిపాలెం, 1 మాచవరం, 2ఆ కురాజుపల్లి, 2మోర్జంపాడు, 5 పిన్నెల్లి, మొత్తం 12 రిక్షాలు పంపిణీ ఆయా పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు ప్రసాద్, పి. లక్ష్మా రెడ్డి, ఎస్.రవి, కే.రామరాజు, ఎస్.రవి లకు ఎంపీడీవో విష్ణు చిరంజీవి, సూపర్డెంట్ ప్రసాద్, జి.ఎస్.డబ్లు ఉషారాణి, ఎంసీవో లక్ష్మయ్య, మండల పరిషత్ కార్యాలయం సిబంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పట్టణ సీఐ నాగమల్లేశ్వరావు ఆధ్వర్యంలో మసీద్ లో వారికి పండ్లు, పాయసం, ఖర్జూరం అందచేశారు. మంగళవారం పట్టణ మసీదులో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు కన్నా ఆర్మీ బృంద సభ్యులు ఉన్నారు.



## గురజాల లో అధికార పార్టీ రౌడీయిజం కొనసాగుతుంది

- మీరు చేసే అరాచకాలకు తగు మూల్యం చెల్లించుకుంటారు
- ఎవరిని వదలిపెట్టే సమస్య లేదు
- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



**దాచేపల్లి , పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రం లో జంగిల్ రాజ్ నడుస్తుంటే.. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే యరపతినేని అండగా రౌడీయిజం సాగిస్తున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి అన్నారు.గత రాత్రి పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామం లో టిడిపి గుండాల దాడి లో తీవ్రంగా గాయపడి పిడుగురాళ్ల పట్టణంలోని పల్నాడు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బీరవల్లి రామిరెడ్డి ని మహేష్ రెడ్డి పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కాసు మహేష్ రెడ్డి గురజాల నియోజకవర్గం లో అధికార పార్టీ గుండాలు కొనసాగిస్తున్న అరాచకాలపై నిప్పులు చెరిగారు.జూలకల్లు లో ఇప్పటి వరకు 5,6 గురు వైసిపి నాయకులపై అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు.ఏదైనా రాజకీయాలు ఉంటే విమర్శలు చేయండి.తప్పు చేస్తే కేసులు పెట్టాలని, కానీ అకారణంగా పనులపై వెళ్లే వైసిపి నాయకులపై దారి కాచి కర్రలు ఇనుపరాడ్ రాడ్ల తో తీవ్రంగా దాడికి పాల్పడ్డాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ రోజు దాడి చేసే వాళ్ళని,చేయించే వాళ్ళని ఎవ్వరినీ వదిలిపెట్టే సమస్యే లేదని కాసు హెచ్చరించారు. ప్రపంచం లో ఎక్కడా దాక్కున్న లాక్కొచ్చి చట్టం ముందు నిలబెడతామని మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకర్గం లో అరాచకం, గుండాయిజం తప్పితే అభివృద్ధి లేదని కాసు విమర్శించారు. వైసిపి హయాంలో చేపట్టిన పనులకు శిలాఫలకాలు మార్చి ప్రారంభించడం తప్పితే ఒక్క అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవని కాసు మహేష్ రెడ్డి విమర్శలు గుప్పించారు.ఇంకా మూడేళ్లు ఆ తర్వాత వీళ్ళు పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లలో ఎక్కడ దాక్కుంటారో చూస్తామని మహేష్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.రామిరెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మహేష్ రెడ్డి తెలిపారు. మహేష్ రెడ్డి వెంట పిడుగురాళ్ల మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ చాంపియన్స్‌గా విజ్ఞాన్స్ యూనివర్సిటీ

### అధ్యాపకుల టోర్నీలో మరోసారి విజ్ఞాన్ ఆధిపత్యం

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరులోని జేకేసీ కళాశాల ఆధ్వర్యంలో అధ్యాపకుల కోసం ప్రతీ ఏటా నిర్వహించే ప్రతిష్టాత్మక 29వ ఎడిషన్ చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు విజేతగా నిలిచిందని యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు ఎడిషన్లలో (2023, 2024, 2026) మూడు సార్లు విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు విజేతగా నిలవడం విశేషమన్నారు. ఇది అధ్యాపకుల్లో క్రీడాస్ఫూర్తి, జట్టు సమన్వయం, క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. స్థానిక జేకేసీ కళాశాల క్రికెట్ మైదానంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు సాధించింది. జట్టు బ్యాట్స్‌మెన్‌లో గిరిధర్ 31 పరుగులు (33 బంతుల్లో 5 ఫోర్లు), మాదినేని లోకేష్ 27 పరుగులు (12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), పూర్ణ చంద్రరావు 20 పరుగులు (8 బంతుల్లో 3 సిక్సులు) చేసి జట్టుకు బలమైన స్కోర్‌ను అందించారు. ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల బౌలర్లలో పందిరి అజయ్‌బాబు, హుస్సేన్‌లు చెరో రెండు వికెట్లు తీశారు. చందూస్ సిల్వర్ కప్ విజేతలుగా నిలిచిన క్రికెట్ జట్టు సభ్యులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీ తీరుపై నిరసన వ్యక్తం చేసిన బిజెపి




**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధా మాధవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రపంచ దేశాల ఏఐ సమ్మెట్లో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి చెందిన వ్యక్తుల తీరుకి నిరసనగా భారీ నిరసన కార్యక్రమం పట్నం బజార్ లోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద నిరసన చేశారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ చర్యలు దేశ ప్రతిష్ట ని నాశనం చేసేలా ఉన్నాయ్ కాంగ్రెస్ పార్టీ ని దేశం నుండి తరిమి కొట్టాలి అన్నారు. రాధామాధవి మాట్లాడుతూ అంతర్జాతీయా ప్రతినిధుల ముందు దేశ పరువు తీసిన కాంగ్రెస్ నాయకులు ని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ తన ప్రవర్తన ని మార్చుకుని దేశ ప్రజలకి క్షమాపణ చెప్పక పోతే ఉద్యమం ని తీవ్రం చేస్తాం కాంగ్రెస్ వాళ్ళని బయట తిరగనివ్వం అని హెచ్చరించారు. మహిళామోర్చా అధ్యక్షురాలు డాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మిర్చియార్డ్ డైరెక్టర్ శ్రావణకుమారి మహిళా మచ్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడ్డి నాగమల్లేశ్వరి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి హరి పావని, కాసు శ్రీదేవి, డాక్టర్ స్రవంతి, శ్రీను నాయక్ తుంగ యశ్వంత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన డైమండ్ బాబు



**తాడికొండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని కార్యకర్తకు రోడ్ యాక్సిడెంట్లో గాయాలు తగలడంతో విశ్రాంతి తీసుకుంటున్న కార్యకర్తను వైయస్సార్సీపి తాడికొండ ఇన్చార్జి వనమా బాల వజ్రబాబు మంగళవారం రాత్రి పరామర్శించారు.తుళ్లూరు మండలం లింగాయపాలెం గ్రామవాసి మాదాల వెంకట శేషగిరిరావు సోమవారం బైక్ పై వెళ్తూ యాక్సిడెంట్ గురికాగా, నేడు ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అనుకోకుండా జరిగే విపత్కర పరిస్థితులకు కార్యకర్తలకు మనోధైర్యం కల్పించడానికి జగన్మోహన్ రెడ్డి గారు ఇన్సూరెన్స్ కవరేజ్ చేయిస్తున్నారని త్వరలో అది అందరికీ ప్రతి కార్యకర్తకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండలం నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోపిడి దొంగలు అరెస్ట్

- రూ. 69.25 లక్షల సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పి






**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తల్లి ధూళిపాళ్ళ ప్రమీలా దేవి ఇంట్లో జరిగిన చోరీ కేసును పొన్నూరు రూరల్ పోలీస్ లు చేదించారు. అరెస్ట్ వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చింతలపూడి గ్రామంలో రాత్రి సమయం లో తాళం వేసి ఉన్న లోకి ప్రవేశించి బీరువా ను పగల గొట్టి దాని లో ఉన్న 42 సవరలు బంగారం, 10.5 కేజీ ల వెండి, లక్ష నగదు వాటి మొత్తం విలువ సుమారు సుమారు రూ. 69,25,000/- దోపిడీ చేసి నిందితులు పరారైనారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, కేవలం 7 రోజుల్లోనే దోపిడీకి పాల్పడిన 5 ముద్దాయిలను పొన్నూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల ఆచూకీ తెలుసుకోవడంలో కీలక పాత్ర పోషించిన చేతి వేలిముద్రలు, టవర్ లొకేషన్ ఆధారంగా గుర్తించారు. కేసు తీవ్రతను బట్టి పొన్నూరు రూరల్ సీ.ఐ కృష్ణయ్య కేసు దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా, ఫింగర్ ప్రింట్ వారు ఇచ్చిన సమాచారం ఒక కార్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న 5 వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఘటనా స్థలంలో లభించిన భౌతిక ఆధారాలు, సాంకేతిక బృందం అందించిన సాంకేతిక ఆధారాలను బట్టి విచారించగా ఏలూరు జిల్లా ఆడపడుచు చెందిన సత్తెనపల్లి రాకేష్ అంచర్లుగా గుర్తించారు. ఇతనిపై స్టేషన్లలో 35 కేసులు నమోదయినాయి. రాకేష్ తో పాటు చోరీలో పాల్గొన్న ఆశీర్వాదం, కుమార్, దుర్గాప్రసాద్, రఘు అనేవాళ్లను అరెస్ట్ చేశారు. వారి నుంచి నగదు తో పాటు చోరీకి ఉపయోగించిన కారు, బైకును స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యక్తులు కలిసి రాత్రిపూట తాళం వేసి ఉన్న ఇంటి తలుపులు పగులకొట్టి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగిలించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుని చెడు వ్యసనాలకు ఖర్చు పెడుతూ ఉంటారని విచారణలో తెలిసింది, వారిలో ఇద్దరూ ముద్దాయిలు పరారిలో ఉన్నారు. ఈ క్రమంలో మొదటి ముద్దాయి అయిన పాత నేరస్తుడు సత్తెనపల్లి రాకేష్ అను అతని పై జిల్లాల్లో ఇప్పటి వరకు మొత్తం 34 దొంగతనం కేసులు ఉన్నవి, ఈ క్రమంలో అతనిపై ఆ జిల్లాల్లో నిఘా ఎక్కువగా ఉన్నదని ప్రకాశం జిల్లాలో అతనికి విక్కీ అను వ్యక్తి ద్వారా పరిచయం అయిన ఎ2 ముద్దాయి అయిన ఆశీర్వాదం ద్వారా కొత్త ప్రాంతంలో దొంగతనాలు చేస్తే పట్టుకోలేరు అను ఉద్దేశ్యంతో కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామస్తుడైన ఆశీర్వాదం చూపించిన తాళం వేసిన ఇళ్ళను రెక్కి నిర్వహించి దొంగతనాలు చేయడం ప్రారంభించినారు. ఈ క్రమంలో ది.16.02.2026 వ తేదిన పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని చింతలపూడి గ్రామంలో ఫిర్యాది ఇంటికి తాళం వేసి ఉండగా పగలు సమయంలో రాకేష్, ఆశిష్, ఆశీర్వాదంలు వచ్చి రెక్కి నిర్వహించి అర్ధరాత్రి 1.30 గం:ల నుండి 2.30 గం:ల మద్యలో చీరాలలో దొంగతనం చేసిన ఇండికా కారులో వచ్చి దొంగతనం చేసినారు. ఈ కేసు విచారణంలో బాగంగా ఈ కేసుకు సంబందించిన మొత్తం బంగారు వస్తువులు 42 సేవర్ల బంగారం ను రికవరీ చేయడం జరిగింది అలాగే వెండి వస్తువులు మొత్తం 8, కొన్ని కరిగించగా వాటికి సంబందించిన కరిగించిన వెండిని, దొంగిలించిన ఒక లక్ష రూపాయలను రికవరీ చేయడం జరిగింది, అలాగే దొంగతనం చేయు క్రమంలో ఉపయోగించిన మోటార్ సైకిల్ ను, కార్ ను తదుపరి దర్యాప్తు నిమిత్తం సీజ్ చేయడం అయినది. ఈ కేసును తెనాలి డి.ఎస్.పి జనార్ధన్ రావు పర్యవేక్షణలో పొన్నూరు రూరల్ సీఐ పీ. కృష్ణయ్య, పొన్నూరు రూరల్ ఎస్సై. శ్రీహరి, చేబ్రోల్ ఎస్సై వీర నారాయణ, ఏఎస్సై శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుల్ లు రవి, శివయ్య, సుదీర్, గోవింద రాజు, హోం గార్డ్ రాజేష్ ల బృందంతో కలిసి, కేవలం 07 రోజుల్లోనే చేధించారు. వారిని ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు.

# గర్భిణీని ఢీకొట్టిన ద్విచక్రవాహనం

- గర్భంలో శిశువు మృతి
- శోకంలో కుటుంబ సభ్యులు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** తాడేపల్లి రూరల్ మెల్లింపూడికి చెందిన మహమ్మద్ రజియా తెలంగాణా రాష్ట్రానికి చెందిన తర్నూజు శివకుమార్ గత ఏడాదిలో ప్రేమించుకుని కుటుంబ సభ్యుల అంగీకారంతో వివాహం చేసుకున్నారు. రజియా గర్భిణీ కావడంతో స్వగ్రామమైన మెల్లింపూడిలోని తల్లిదండ్రులు వద్దకు వచ్చింది. మంగళగిరిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి గత కొన్నిరోజులుగా చెకప్ కోసం వెళుతోంది. ఈక్రమంలో మంగళవారం ఉదయం ఇంటివద్ద నుండి రజియా అమ్మ, మేనత్తతో కలసి మంగళగిరి అనుపత్రికి చెకప్ కోసం వచ్చారు. డాక్టర్ లేకపోవడంతో ఆసుపత్రి ఎదురుగా ఉన్న జ్యూస్ షాపుకు వెళ్లారు. జ్యూస్ తాగిన అనంతరం ఆనుపత్రికి వెళ్లే క్రమంలో డివైడర్ను దాటి వస్తుండగా మంగళగిరి నుండి విజయవాడ వైపు అతివేగంగా వెళుతున్న ద్విచక్రవాహనం రజియాను ఢీకొట్టింది. బైక్ ఢీకొనడంతో బోర్లా పడిన రజియాను ద్విచక్రవాహనం ఈడ్చుకు వెళ్లింది. శరీరంపై పలు గాయాలతో పైకి కనబడని విధంగా పొట్టకు గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు ప్రమాదం కారణంగా గర్భంలో వున్న శిశువు మృతి చెందినట్లు నిర్ధారించారు. జరిగిన ఘటనపై రజియా తండ్రి మహమ్మద్ గాలిబ్ మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. జరిగిన ఘటనపై కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది..ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తు ఘటనకు కారణమైన యువకులు పట్టణ పరిధిలోని టిడ్కో గృహ సముదాయానికి చెందిన వారని, వారు ఇద్దరు మైనర్లు అని సమాచారం. ఫిర్యాదు మేరకు మంగళగిరి పట్టణ పోలీసులు ప్రమాదానికి కారణమైన మైనర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

# చౌటపాపాయపాలెం లో శివ కళ్యాణం 110వ వార్షికోత్సవ మహోత్సవములు



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని చౌటపాపాయపాలెంలో శ్రీ శృంగేరి జగద్గురు మహా సంస్థానం వారు శ్రీ బాల త్రిపుర సుందరి పార్వతి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో 110 వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శివకళ్యాణం వేద పండితులచే ఘనంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం పాల్గొన మాసంలో శివ కళ్యాణం జరుగుతుందని, ముందుగా ఉదయాన్నే రుద్రాభిషేకం, రుద్ర హోమం, పూర్ణాహుతి, వేద పండితులచే శివ కళ్యాణం ఘనంగా నిర్వహించారు, సాయంత్రం ఉత్సవమూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పి ఏ మురళి, ముదిగొండ జయ రామ శర్మ, ఏపూరి శ్రీనివాసరావు, గ్రామస్తులు, శివ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మహా యజ్ఞంలా జనసేన సభ్యత్వ నమోదు

- యువతకు, విద్యార్థులకు పెద్ద ఎత్తున భాగస్వామ్యం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్





**గుంటూరు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదును ఒక మహా యజ్ఞంలా చేపట్టాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని జిల్లా, నగర కమిటీ నేతలు, డివిజన్ అధ్యక్షులతో పాటుగా ముఖ్య నాయకులతో అయన సమావేశమయ్యారు. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న ఉద్యమి సభ్యత్వ నమోదుపై చర్చించారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం గతంలో కన్నా ఈసారి మూడింతల సభ్యత్వాలు నమోదయ్యేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బోనబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పండగ వాతావరణంలో సభ్యత్వ నమోదును ప్రారంభిద్దామన్నారు. సభ్యత్వ నమోదుని ప్రతీ ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదుకు సంభందించి ఎటువంటి సందేహాలు ఉన్నా పరిష్కరించేందుకు పార్టీ కార్యాలయంలో ఐటీ నిపుణులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని బోనబోయిన శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం ఉమ్మడి గుంటూరు జిల్లాలో లక్ష సభ్యత్వాలు చేసామని ఇప్పుడు మూడు నుంచి నాలుగు లక్షల సభ్యత్వాలే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ కు ఇష్టమైన యువతను, విద్యార్థులను ఇందులో పెద్దఎత్తున్న భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రతీ ఇంట్లో జనసేన సభ్యత్వం ఉండేలా చూడాల్సిన బాధ్యత సాధక్ లదేనన్నారు. జనసేన పార్టీకి పట్టుకొమ్మలైనా మహిళలకు పెద్దపీట వేయాలని గాదె వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధక్ష్యులు అడపా మాణిక్యాలరావు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, 18 వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, మిర్చియార్డ్ డైరెక్టర్లు నక్కల వంశీ, కటకం శెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో దూకి వృద్ధుని బలవన్మరణం



**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన వృద్ధుడు కటికల కాశియ్య (65) గుంటూరు బ్రాంచ్ (నార్నెపాడు కాలువ) కెనాల్లో దూకి బలవన్మరణం చెందాడు. స్థానికుల సమాచారంతో కాలవలో గాలించి మృతదేహాన్ని కుటుంబీకులు వెలికి తీశారు. అనారోగ్య కారణాలతోనే ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. మృతునికి భార్య పద్మావతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంగళగిరిలో పలు షాపుల్లో చోరీ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణంలో ఒకేరోజు దొంగతనాలు జరిగిన ఘటన ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు మంగళగిరి పట్టణ పరిధిలోని మెయిన్ బజారులోని పలు దుకాణాల్లో గుర్తుతెలియని దుండగుడు ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తరువాత చోరీకి పాల్పడ్డాడు. వారాహి కిడ్స్ వేర్ దుకాణంలో వెనుకనుండి షాపు తలుపులు పగలకొట్టి క్యాష్ కౌంటర్ లో వున్న లక్ష రూపాయల నగదును అపహరించుకు పోయారని షాపు నిర్వాహకులు తెలిపారు. పక్కనే వున్న తులసి సిల్క్ బట్టల షాపులో సుమారు 20 వేల రూపాయల విలువచేసే చీరలు అపహరణకు గురయ్యాయని షాపు యజమాని పేర్కొన్నాడు. నూతనంగా పని జరుగతున్న మరో షాపులో దొంగతనం చేయడానికి యత్నించిన దుండగుడు ఆ షాపులో ఏమీ లేకపోవడంతో అక్కడ పనిచేసే వర్కర్ల షర్టును వేసుకుని అతను వేసుకున్న షర్ట్ అక్కడ పడవేసి వెళ్లినట్లు సిసి టివి ఫుటేజ్ ఆధారంగా షాపు యజమానులు గుర్తించారు. మరుసటి రోజు గుర్తించిన ఆయా షాపుల యజమానులు సిసిటివిల ఫుటేజ్ సేకరించి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలు, జూనియర్ కాలేజీలు, నాగార్జునసాగర్ లోని డిగ్రీ కాలేజీలో విద్యార్థుల ప్రవేశానికి 2025 బి 26 సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా 50 ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి 80 మంది చొప్పున, 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు, ఏపీ ఆర్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశానికి, ఏపీ ఆర్ డిగ్రీ కళాశాల, నాగార్జునసాగర్ లో డిగ్రీ మొదటి సంవత్సరం చేరటానికి ఈ ఏడాది ఏప్రిల్ 24 న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా, గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ ఎం రజిని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. దరఖాస్తుదారులు మార్చి 31 సాయంత్రం ఐదు గంటల వరకు https://aprs.apcfss.in వెబ్సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుని, దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ పి సాంబశివరావు, మైనారిటీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఏ. బాలశ్రీ, తాడికొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి. మధుసూదనరావు పాల్గొన్నారు.

# అకాల వర్షం జల్లులతో అన్నదాత ఆందోళన

పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు



**మాచవరం మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను వాయుగుండం గా మారి మాచవరం మండలం లో మంగళవారం వర్షం జల్లు పడటంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. అన్నదాతలు శ్రమించి పండించిన మిర్చి, కంది పంట ఇప్పటికే వారం రోజులుగా ఎండలకు కళ్ళల్లో ఆరబెట్టుకుంటున్నారు. మిర్చి ఆరిపోయి పంటను అమ్ముకునే సమయానికి ఇలా అకాల వర్షాలు రావడంతో ఆ పంటను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మాచవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఉదయం వర్షం జల్లు లు పడటంతో వెంటనే ఆరబోసిన కందులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మిర్చి పంట కూడా నష్టపోకుండా వాటిపై పరదా పట్టలను కప్పి రక్షించుకున్నారు. వర్షం ఇలాగే కొనసాగితే మిర్చిలో తెల్ల కాయ ఏర్పడి ధరలు తగ్గి అవకాశం ఉందని, కందులు కూడా ధరలు తగ్గుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.